వరద ఉధృతికి కొట్టుకుపోయిన తాత్కాలిక రహదారి

నిలిచిపోయిన లంక గ్రామాల ప్రజల రాకపోకలు

ఆహార పొట్లాలను అందించాలన్న గ్రామస్తులు

ఘటనా స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గిడ్డి

చర్యలు చెప్పటాలని అధికారులకు అదేశాలు

మామిడికుదురు/అంబాజీపేట : వరదలు మళ్ళీ మొదలవడంతో లంక గ్రామాల ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. ప్రతి యేటా జులై ఆగష్టు నెలలలో ఎక్కువగా వచ్చే ఈ వరదలతో స్థానికులు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పి.గన్నవరం నియోజకవర్గం లోని పి. గన్నవరం, మామిడికుదురు, అయినవిల్లి మండలాలపై వరదల ప్రభావం అధికంగా ఉంటుంది. ప్రస్తుతం వరద ఉదృతి పెరగడంతో పి. గన్నవరం మండలం గంటి పెదపూడి గ్రామం బూరుగులంక వద్ద గోదావరి నదీ పాయ మీదుగా ఉన్న రహదారి గురువారం సాయంత్రం కొట్టుకుపోయింది. గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న ఈ తాత్కాలిక రహదారి వరద తాకిడికి కొట్టుకుపోవడంతో అక్కడి లంక గ్రామాలకు బాహ్య ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. గంటి పెదపూడి లంక, ఊడిమూడి లంక, బూరుగులంక, అరిగెల వారి పేట మొదలగు గ్రామాలను పూర్తిగా వరద చుట్టముట్టనుంది. పడవ మార్గం ద్వారానే వారు తమ స్వగ్రామాలకు చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వరద ప్రభావంపై లంక గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని, ఆహారపొట్లాలను,మంచినీటిని పూర్తి స్థాయిలో అందరికి అందించాలని కోరారు.

పర్యవేక్షించిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ.: రహదారి వరద ఉధృతికి కొట్టుకుపోయిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ వెను వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతాలలో ఉన్న ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా వరద సహాయక చర్యలను అందించేందుకు చర్యలు చేపడుతున్నామని, వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఎంపీపీ గనిసెట్టి నాగలక్ష్మి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్, స్థానిక సర్పంచ్ దంగేటి అన్నవరం, ఎంపీటీసీ పల్లి మోషే, తదితరులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

సఖినేటిపల్లి, ప్రభన్యూస్: జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం వి.వి.మెరక గ్రామంలోని గాంధీనగర్ ఓదూరి రాజా నివాసంవద్ద మండల అధ్యక్షులు గుబ్బల ఫణికుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రతీ కార్యకర్తకు, కుటుంబసభ్యులకు భరోసాగా ఉంటుందని ప్రమాదం జరిగితే ప్రమాదభీమా రూ.50వేలు, అలాగే ప్రమాదవశాత్తు ప్రాణ నష్టం జరిగితే రూ.5లక్షలు భీమా సదుపాయం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, క్రియాశీలక వాలంటీర్లు పాల్గొన్నారు.

మొక్కును తీర్చుకున్న టీడీపీ నాయకుడు

ఎమ్మెల్యే గిడ్డికి తులా భారం

మామిడికుదురు/అంబాజీపేట, ప్రభన్యూస్ : కూటమి గెలుపు సాధించాలని కోరుకుంటూ తెలుగుదేశం పార్టీ నాయకుడు చొల్లంగి సత్తిబాబు కోరుకున్న మొక్కును బుధవారం పి.గన్నవరంలోని సాయిబాబా ఆలయం వద్ద తీర్చుకున్నారు. బెల్లంతో స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను తులా భారం వేయించి మొక్కును తీర్చుకున్నారు సత్తిబాబు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, మండల అధ్యక్షుడు సాదనాల జేడి, తదితరులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

స్ట్రెస్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ, సికింద్రాబాద్

శాఖ చిరునామా : డోర్ నెం.5-9-76, 2వ అంతస్తు, ప్రభాత్‌టవర్స్, ఎస్‌బిఐ ఎదుట, అమరావతి ఎల్‌హెచ్‌ఓ, చాపెల్ రోడ్డు, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ -500 001

ఇ-వేలం రద్దు ప్రకటన

"ఇండియన్ ఎక్స్‌ప్రెస్" తూర్పుగోదావరి జిల్లా + "ఆంధ్రప్రభ" తూర్పుగోదావరి జిల్లాలో 20.06.2024న ప్రచురించబడిన ఇ-వేలం నోటిఫికేషను మరియు ఖాతా మెస్సర్స్ శ్రీ కళ్యాణ్ చక్రవర్తి రైస్ మిల్ కు సంబంధించి మా ఇ-వేలం అమ్మకం ప్రకటన తేది: 05.06.2024 (ఇక మీదట "సదరు అమ్మకం ప్రకటన" గా వ్యవహరించబడును) ను దయచేసి గమనించగలరు. 19.07.2024న జరగవలసి ఉన్న ఇ-వేలం సాంకేతిక కారణాల కారణంగా రద్దు చేయబడినది మరియు రెక్టిఫికేషన్ తరువాత వేలం అమ్మకం కొరకు ఆస్తులు ఉంచబడును. యావన్మంది ప్రజలు దీనిని గమనించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: 18-07-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి: ఎంపిపి కేతా

రాజోలు, ప్రభ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్ధులను చేర్పించాలని రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాస్ అన్నారు. గురువారం రాజోలు బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, చింతలపల్లి ఉన్నతపాఠశాలలో విద్యార్ధులకు స్టూడెంట్ కిట్లు పంపిణీ నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపిపి కేతా శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి మట్టా శైలజ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధన అందించడం జరుగుతుందని అందువల్ల ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.

హెల్మెట్ తప్పనిసరి...

రామచంద్రపురం, ప్రభ న్యూస్ : వాహనచోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి కే.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం రామచంద్రపురం న్యాయసేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. సబ్‌కోర్టు ప్రాంగణంనుండి మెయిన్‌రోడ్డు మీదుగా న్యాయవాదులు, ఎస్‌ఐ సురేష్‌బాబు, పోలీసు సిబ్బంది వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణరక్షణ పొందాలని పిలుపునిస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శారద, ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ వి.నాగేశ్వరరావునాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు పిల్లి మురళీమోహనవెంకటరమణ, పలివెల సత్యనారాయణ, వాడ్రేవు సాయిప్రసాద్, వికాస్ కళాశాల విద్యార్ధులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్ధులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

జీవో నెంబర్ 117 రద్దుచేయాలి...

సఖినేటిపల్లి, ప్రభ న్యూస్ : గత ప్రభుత్వంలో జీవో నెంబర్ 117వల్ల 3, 4, 5 తరగతులను హైస్కూల్‌లో కలిపి జీహెచ్‌ఎంఎస్, పీడీ పోస్టులు రద్దుచేసారని దీనివల్ల అనేక హైస్కూళ్ళలో ఆయా ఉపాధ్యాయులు లేక విద్యార్ధులు చాలా ఇబ్బంది పడుతున్నారని జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి మాలే శ్రీనివాస్‌నగేష్ అన్నారు. ఈ పోస్టులను వెంటనే పునరుద్దరించాలని విద్య, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌కు మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. జీవో నెంబర్ 117ను రద్దుచేసి ప్రాధమిక విద్యను పూర్వంవలే నిర్వహించాలని మంత్రిని కోరినట్లు మాలే శ్రీనివాస్ తెలిపారు.

పంచాయతీల ఇన్‌చార్జ్ విస్తరణాధికారిగా రవి

అయినవిల్లి, ప్రభ న్యూస్ : అయినవిల్లి మండల పంచాయతీల ఇన్‌చార్జ్ విస్తరణ అధికారిగా వీరవల్లిపాలెం పంచాయతీ కార్యదర్శి గరిమెళ్ళ రవిని నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీచేసారు. ఇప్పటివరకు ఇక్కడ ఈఓపిఆర్‌డిగా పనిచేసిన మోహనకృష్ణ ఇటీవల పదవీవిరమణ చేసారు. ఈ నేపధ్యంలో మండలంలో సీనియర్ పంచాయతీ కార్యదర్శిగా ఉన్న రవిని ఇన్‌చార్జ్ ఈఓపిఆర్‌డిగా ఉన్నతాధికారులు నియమించారు. కాగా తొత్తరమూడి పంచాయతీ ఇన్‌చార్జ్‌గా రవి పనిచేస్తున్నారు. ఈసందర్భంగా ఎంపీడీఓ టి.సూర్యనారాయణమూర్తి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, మండలపరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు రవికి అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

కొత్తపేట, ప్రభ న్యూస్ : కొత్తపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్ధులకు కిట్ల పంపిణీ జరిగింది. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్యఅతిధిగా హాజరై ఈ కిట్లను అందజేసారు. ఎంఈఓ ఎం.హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందన్నారు. మెరుగైన వసతులు కల్పిస్తుందన్నారు. విద్యార్థులు వాటిని సక్రమంగా వినియోగించుకుని ఉన్నతశిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల పదవతరగతిలో మండలంలో 584 మార్కులతో ద్వితీయస్థానం పొందిన కోలా మోహన్‌సత్యశ్రీసాయిసుభాష్‌ను ఎమ్మెల్యే బండారు మెమెంటోతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మార్గాని గంగాధర్, సర్పంచ్ బూసి జయలక్ష్మీ భాస్కరరావు, ఉపసర్పంచ్ కంఠంశెట్టి శ్రీనివాసరావు, వాడపాలెం సర్పంచ్ త్యామ బాబు, ఎంపిటిసి పల్లి శాంతి, మాజీ జెడ్‌పిటిసి ధర్నాల రామకృష్ణ మాజీఎంపిటిసి దేవపాటి వెంకటేశ్వరరావు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ బీర శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, వాసంశెట్టి సత్యనారాయణ, మిద్దే ఆదినారాయణ, ఇస్సాక్, సలాది చిన్ని, కృష్ణ చోడపనీడి ఉమ, ఎంఈఓ లీలావతి, హెచ్‌ఎం రంకిరెడ్డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,OGURI SUBASH CHANDRA BOSU(new name) s/o Nageswara rao, resident of Door no. 5- 7/1, Gudimellanka village, Malikipuram madal, Dr.B.R Ambedkar konaseema district, A.P,

Have changed my name SUBHASH CHANDRA BOSE OGURI (old name) to OGURI SUBASH CHANDRA BOSU (new name) Hence after all my documents (passport....etc) and correspondence will continue with my new name OGURI SUBASH CHANDRA BOSU.Today on wards use my new name for all further transactions.

CHANGE OF NAME

I,KOLLU VEERA SWAMI s/o satyanarayana resident of Door no. 3-29-1, Vakkalanka village,Ambajipeta madal, Dr.B.R Ambedkar konaseema district, A.P,

Have changed my name ULLAMPARTHI VENKATESWARA RAO (old name) to **KOLLU VEERA SWAMI** (new name) Hence after all my documents (passport..etc) and correspondence will continue with my new name KOLLU VEERA SWAMI.Today on wards use my new name for all further transactions.

CHANGE OF NAME

I,PRODDOKU LOIS JOHN(new name) previously called ABONMEI LOIS LIANGMEI (old name) W/o PRODDOKU JOHN RAJ KUMAR, Age of 46 and resident of Door.No. 10-4-32/C, Sheshagira street, Ramarao peta, Kakinada - 533003, Kakinada Urban Mandal, Kakinada District, Andhra Pradesh, India, renounced / relinquished and abandoned the use of former name and assume the new name PRODDOKU LOIS JOHN for all purposes vide affidavit dt.12-07-2024.

కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: విజయవాడ, డోర్ నెం.59-12-6, గ్రేస్ లైన్, గాయత్రినగర్, ఘంటసాలవారి వీధి, విజయవాడ, కృష్ణా జిల్లా-520008.

సంక్షిప్త డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు

(I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: **పేరాబత్తుల జ్యోతి, భర్త: రామలింగరాజు,** డి.నెం. 10-407, తారకరామ నగర్, అమలాపురం-533201, డా. బి ఆర్ ఎ కోనసీమ జిల్లా. **హామీదారు పేరు మరియు చిరునామా: దాసరి ఉమా మహేశ్వరరావు, తండ్రి: సాయి బాబాజీ,** డి.నెం.1-32, పెద రెడ్డిపల్లి, సమనస,అమలాపురం-533213, డా. బి ఆర్ ఎ కోనసీమ జిల్లా.

(II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం & చెల్లించవలసిన బకాయి మొత్తము: **టర్మ్ లోన్ అకౌంట్ నెం. 96009602141** క్రింద తేది 10-05-2024 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.3,14,219/- (అక్షరాల మూడు లక్షల పద్నాలుగు వేల రెండు వందల పంతొమ్మిది రూపాయలు)** + తదుపరి వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు,ఛార్జీలు మొ॥.

(III) డిమాండ్ నోటీసు తేది: **09-05-2024** **(IV)** ఎన్.పి.ఎ. తేది: **13-04-2024**

(V) స్థిరాస్తి వివరములు: డా. బి ఆర్ ఎ కోనసీమ జిల్లా, అమలాపురం మండలం మరియు ఎస్ఆర్ఓ, అమలాపురం, చిందాడ గరువు గ్రామపంచాయితీ, పేరూరు గ్రామం, ఆర్.ఎస్. నెం.628/3A, డాక్యుమెంట్ నెం. 7937/2019 తేది. 16-12-2019 ప్రకారం **95.52 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం** దాసరి ఉమా మహేశ్వరరావు, తండ్రి: సాయి బాబాజీ పేరునగలదు. **హద్దులు:-**తూర్పు: రోడ్డు -18.1 అ॥, పడమర: రాంకిరెడ్డి పెద్ద రాజు భూమి 18.1 అ॥, దక్షిణం:ఈ నెంబరులోని మిగతా స్థలం-47.7 అ॥, ఉత్తరం: ఎగ్రిక్యూటెంట్ స్థలం 47.6 అ॥.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు/హామీదారులు **కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్, అమలాపురం బ్రాంచ్, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా** నుండి ఋణము పొందియున్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలను అనుసరించి సకాలంలో చెల్లించకపోవటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకువారు మీకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున/సక్రమమైన ఎకనాలెడ్జ్‌మెంట్ లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీచేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు/హామీదారులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం నందలి సెక్షన్ 13(4) ప్రకారం బ్యాంక్ బకాయిలను రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

ఈ నోటీసులో తెలిపిన సెక్యూర్డ్ అస్తులను సర్ఫేసి సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం లేదా లీజు ద్వారా బదిలీ చేయరాదని మీరు గమనించగలరు. ఒకవేళ చేసినట్లయితే సదరు చట్టం నందలి సెక్షన్ 29 ప్రకారం మీరు శిక్షార్హులు. సదరు చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

తేది: 19-07-2024, ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి, కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ లిమిటెడ్

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **29.07.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
గజియాబాద్	101542513780	తేతల ఆర్ రెడ్డి	తండ్రి తేతల దుర్గా ప్రసాద్ రెడ్డి	తేతలి దుర్గాప్రసాద్ రెడ్డి 5-245, రాముడమ్మపేట ఓల్డ్ రైల్వేస్టేషన్ రోడ్డు, అనపర్తి, తూర్పుగోదావరి, ఆంధ్రప్రదేశ్ -533342	19/02/2024	90,366.5

వేలం తేది : 29.07.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్